ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 19.06.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్ ప్రపంచానికే విశ్వసనీయమైన భాగస్వామిగా ఆవిర్భవించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఫ్రాన్స్ పర్యటన ముగించుకుని మోదీ న్యూ ఢిల్లీ తిరిగి వచ్చారు.

2. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన నిధి కింద 23 వ విడత నిధులు 18 వేల 880 కోట్ల రూపాయలను ప్రధానమంత్రి రేపు విడుదల చేస్తారు.

3. గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో ప్రభుత్వ కొనుగోళ్లను పెంచేందుకు ఒక అవగాహన పత్రం పై నిన్న సంతకాలు చేశారు.

4. దేశంలో అనేక చోట్ల ఈ రోజు భారీ వర్షాలు కురుస్తాయి.

## PM - INDIAN COMMUNITY:

ప్రపంచానికి భారతదేశం ఒక నమ్మకమైన భాగస్వామిగా ఎదుగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. నిన్న రాత్రి పారిస్‌లో ప్రవాస భారతీయులనుద్దేశించి ప్రసంగించిన ఆయన, ఒకప్పుడు దేశాల మధ్య సంబంధాలు కేవలం వాణిజ్యం ఆధారంగానే నిర్ణయించబడేవని, కానీ నేడు వాణిజ్యంతో పాటు నమ్మకం కూడా అంతే ముఖ్యం అయిందని చెప్పారు. ప్రతి దేశం ఒక నమ్మకమైన సరఫరా గొలుసును స్థిరమైన భాగస్వామ్యాన్ని కోరుకుంటోందని, దీర్ఘకాలం పాటు విశ్వసించదగిన అటువంటి భాగస్వాముల కోసం ప్రతి దేశం అన్వేషిస్తోందని ప్రధానమంత్రి అన్నారు. రాబోయే తరాలకు వృద్ధి, ఆవిష్కరణలు అవకాశాలను అందించే వివిధ రంగాలలో భారతదేశం పెట్టుబడులు పెడుతోందని మోదీ పేర్కొన్నారు. భారతదేశ

ప్రయాణంలో ఇది ఒక నిర్ణయాత్మక కాలమని, ఇక్కడ ఆకాంక్షలు సరికొత్త శిఖరాలను తాకుతున్నాయని ఆయన అన్నారు. ఎవియాన్‌లో జరిగిన జీ7 సమావేశంలో నమ్మకం ఆధారిత భాగస్వామ్యాల ప్రాముఖ్యతను తాను నొక్కి చెప్పానని మోదీ గుర్తు చేశారు. గ్లోబల్ గవర్నెన్స్ అందరినీ కలుపుకొని పోయినప్పుడే అది ప్రభావవంతంగా ఉంటుందనే స్పష్టమైన సందేశాన్ని జీ7 సదస్సుకు భారతదేశం అందించిందని ఆయన అన్నారు. ప్రపంచ వృద్ధిని అందరూ పంచుకున్నప్పుడే అది స్థిరంగా ఉంటుందని, అలాగే సాంకేతికతను నమ్మినప్పుడే అది మానవాళికి నిజమైన ప్రయోజనాన్ని చేకూరుస్తుందని చెప్పారు. ప్రపంచం ప్రస్తుతం అనిశ్చితి అస్థిరతలతో కూడిన కాలాన్ని ఎదుర్కొంటోందని మోదీ అన్నారు. ఈ సవాలుతో కూడిన సమయాల్లో ఫ్రాన్స్, భారతదేశాల మధ్య భాగస్వామ్యం నమ్మకం, స్థిరత్వం సహకారానికి ఒక బలమైన స్తంభంగా మారిందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఇరుపక్షాలు తమ సంబంధాన్ని ప్రత్యేక గ్లోబల్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్ షిప్ స్థాయికి పెంచుకున్నాయని ఆయన చెప్పారు. వచ్చే ఏడాది ఇరు దేశాలు కలిసి తృష్ణ ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నట్లు మోదీ వెల్లడించారు. ఈ ఉపగ్రహం ప్రపంచంలో నీరు ఆహార భద్రతను నిర్ధారించడానికి దోహదపడుతుందని ఆయన తెలిపారు. తన ప్రభుత్వం 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సమయంలో తాను ఫ్రాన్స్ చేరుకున్నానని మోదీ చెప్పారు. గత 12 ఏళ్లలో భారతదేశం అన్ని రంగాలలో గణనీయమైన వృద్ధిని సాధించిందని ఆయన అన్నారు. అంతకుముందు, మోదీకి బోంజోర్ మోదీ అనే సందేశంతో భారత్ మాతా కీ జై నినాదాలతో ఘన స్వాగతం లభించింది. ఫ్రాన్స్‌లోని భారతీయ సమాజం భారీ సంఖ్యలో తరలివచ్చి మోదీ, మోదీ భారత్ మాతా కీ జై అంటూ నినాదాలు చేశారు.

NSD

## PM LEFT NEW DELHI

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన పారిస్ పర్యటనను ముగించుకుని న్యూఢిల్లీకి పయనమయ్యారు. ఇది ఫ్రాన్స్, స్లోవేకియా దేశాలలో ఆయన జరిపిన పర్యటనలో మూడవ విడత ముగింపును సూచిస్తుంది. తన ఫ్రాన్స్ పర్యటన ముగిసిన సందర్భంగా మోదీ సోషల్

మీడియా వేదికగా స్పందిస్తూ, రాబోయే రోజుల్లో భారత్-ఫ్రాన్స్ మైత్రి మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. చర్చలు, ఫలితాల పరంగా ఈ ఫ్రాన్స్ పర్యటన ఎంతో సమగ్రంగా సాగిందని ప్రధానమంత్రి అన్నారు. ప్రధానమంత్రి మోదీ తన ఫ్రాన్స్ పర్యటనను ముగించుకుంటున్న తరుణంలో, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఆయన కోసం ప్రత్యేకంగా హిందీలో ఒక వీడ్కోలు వీడియో సందేశాన్ని రికార్డ్ చేశారు.

NSD

**PREZ - MADHYA PRADESH**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు మధ్యప్రదేశ్‌లోని ఓంకారేశ్వర్‌లో అంతర్జాతీయ సికిల్ సెల్ దినోత్సవం సందర్భంగా నిర్వహించే ఒక కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత, ఆమె ఒడిశాలోని రైరంగ్‌పూర్‌కు పయనమవుతారు, అక్కడ ఆమె పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. వీటిలో ఎయిమ్స్ భువనేశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం, గనుల ప్రభావిత గ్రామాలకు ఉద్దేశించిన భారీ గ్రామీణ పైపుల నీటి సరఫరా పథకం, బ్రహ్మకుమారీస్ సంస్థకు చెందిన మాతృశక్తి భవన్  ఒక ప్రత్యేక సర్క్యూట్ హౌస్ ఉన్నాయి. ఆమె పర్యటన తదుపరి దశలో భాగంగా, రాష్ట్రపతి ముర్ము  ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు ఒడిశాలోని మయూర్‌భంజ్ జిల్లా పహాడ్‌పూర్ గ్రామాన్ని సందర్శిస్తారు.

NSD

**PM – VBRY:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు న్యూఢిల్లీలో ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద రెండు వేల 400 కోట్ల రూపాయల విలువైన ప్రోత్సాహకాలను పంపిణీ చేయనున్నారు. కార్మిక  ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ మాట్లాడుతూ, గత ఏడాది ఆగస్టు నుండి ఈ పథకం కింద 63 లక్షల మందికి పైగా ఉద్యోగులను అధికారిక శ్రామిక శక్తిలోకి తీసుకువచ్చామని, వారిలో దాదాపు 30 శాతం మంది మహిళలు ఉన్నారని తెలిపారు. ఈ పథకం కింద ప్రోత్సాహకాలు పొందిన సంస్థలలో 80 శాతానికి పైగా, 25 కంటే తక్కువ మంది కార్మికులు ఉన్న చిన్న తరహా పరిశ్రమలేనని ఆయన చెప్పారు. తమ మొదటి ప్రభుత్వ

ఉద్యోగాన్ని పొందే యువతకు రెండు విడతల్లో 15 వేల రూపాయల వరకు ప్రోత్సాహకం లభిస్తుందని డాక్టర్ మాండవీయ తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా 15 లక్షల మందికి పైగా లబ్ధిదారుల ఖాతాల్లోకి ఈ ప్రోత్సాహకాలను బదిలీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

NSD

**PM - KISAN SCHEME:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లా తారకేశ్వర్ నుండి ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం 23వ విడత నిధులను విడుదల చేయనున్నారు. దేశవ్యాప్తంగా 9.44 కోట్లకు పైగా రైతులకు చెందిన బ్యాంక్ ఖాతాల్లోకి 18 వేల 880 కోట్ల రూపాయల కంటే ఎక్కువ మొత్తాన్ని నేరుగా బదిలీ చేయనున్నట్లు వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ విడత ద్వారా 2.18 కోట్లకు పైగా మహిళా రైతులు కూడా ప్రయోజనం పొందనున్నారు. ఈ విడుదలతో, ఫిబ్రవరి 2019లో ప్రారంభమైనప్పటి నుండి పీఎం-కిసాన్ పథకం కింద పంపిణీ చేసిన మొత్తం నిధులు 4.46 లక్షల కోట్ల రూపాయలను దాటనున్నాయి. కేవలం పశ్చిమ బెంగాల్‌లోనే, తాజా విడత కింద 45.35 లక్షల మందికి పైగా రైతులు 907 కోట్ల రూపాయల కంటే ఎక్కువ మొత్తాన్ని అందుకోనున్నారు. ఈ సందర్భంగా పశ్చిమ బెంగాల్‌లో పలు కీలక వ్యవసాయ కార్యక్రమాలను కూడా ప్రధానమంత్రి ప్రారంభించనున్నారు.

NSD

**GeM - MoU SUVIDHA KENDRA:**

గవర్నమెంట్ ఇ-మార్కెట్‌ప్లేస్ ఈరోజు న్యూఢిల్లీలో కామన్ సర్వీస్ సెంటర్ ఇ-గవర్నెన్స్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ తో అవగాహనా ఒప్పందంపై సంతకం చేసింది. దేశ వ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ వెనుకబడిన ప్రాంతాలలో ప్రభుత్వ కొనుగోలు అవకాశాల పరిధిని విస్తరించడమే ఈ భాగస్వామ్యం యొక్క ముఖ్య ఉద్దేశమని వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది. 2022లో ఏర్పడిన భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్తూ, ఈ

జెమ్-సీఎస్‌సీ తాజా అవగాహనా ఒప్పందం వారి సహకారంలో ఒక గణనీయమైన విస్తరణను సూచిస్తుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. అంతేకాకుండా, ఈ కొత్త కార్యాచరణ మరింత సమగ్రమైన ఫలితాల ఆధారిత విధానాన్ని అనుసరిస్తుందని, విక్రేతలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ నుండి క్యాటలాగ్ జాబితా రూపకల్పన వరకు పూర్తి మద్దతును అందిస్తుందని స్పష్టం చేసింది.

NSD

**MSP**

నాలుగు రాష్ట్రాల నుండి కనీస మద్దతు ధరకు పప్పుధాన్యాలు నూనెగింజల భారీ కొనుగోళ్లకు వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆమోదం తెలిపారు. తమిళనాడు, గుజరాత్, ఉత్తరప్రదేశ్, హర్యానా రాష్ట్రాలలో ప్రైస్ సపోర్ట్ స్కీమ్ కింద ఈ కొనుగోళ్లు చేపట్టనున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. 2026 వేసవి కాలానికి సంబంధించిన ఆమోదాలలో ఉత్తరప్రదేశ్ అతిపెద్ద లబ్ధిదారుగా అవతరించింది. గుజరాత్‌లో, 2026 వేసవి కాలానికి గాను 18 వేల 250 మెట్రిక్ టన్నుల పెసర కొనుగోలుకు ఆమోదం లభించింది.

NSD

**IMD-WEATHER:**

అస్సాం, మేఘాలయ, ఉప-హిమాలయ పశ్చిమ బెంగాల్ సిక్కింలలోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. అలాగే అరుణాచల్ ప్రదేశ్, బీహార్, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, తమిళనాడు, పుదుచ్చేరి కారైకాల్ ప్రాంతాలలో ఈరోజు మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, ఈరోజు హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లడఖ్, గిల్గిత్, ముజఫరాబాద్, ఉత్తరాఖండ్‌లలో పిడుగులతో కూడిన వడగండ్ల వాన పడే అవకాశం ఉంది. ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ సిక్కింలలోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు ఉరుములు ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది.

NSD

**FIFA WORLD CUP**:

ఫిఫా ప్రపంచకప్‌లో నిన్న రాత్రి అమెరికాలోని అట్లాంటా స్టేడియంలో జరిగిన గ్రూప్ 'ఎ' మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా చేతిలో చెకియా 1-1తో డ్రాగా నిలిచింది, దీనితో నాకౌట్ దశకు చేరుకునే అవకాశాలు ఇరు జట్లకు సజీవంగా ఉన్నాయి.

NSD

**PM - INDIAN COMMUNITY:**

Prime Minister Narendra Modi has said that India is emerging as a trusted partner to the world. Addressing Indian diaspora in Paris last night, Mr Modi said, there was a time when relations between countries were determined solely by trade, but today, trust has become just as important alongside trade. Prime Minister said, every country wants a reliable supply chain and a stable partnership. Every country is in search of such partners on whom trust can be placed for the long term, he said. Mr Modi said, the country is investing across sectors that will drive growth, innovation and opportunity for generations to come. He said that this is a defining period in India's journey, where aspirations are reaching new heights. Mr Modi said that at the G7 meeting in Evian, he emphasised the importance of partnerships based on trust. Prime Minister said, India's message to the G7 Summit was clear that global governance will only be effective when it is inclusive. He said, global growth will be sustainable when it is shared and technology will truly benefit humanity when it is trusted. Mr Modi said that the world is experiencing a period of uncertainty and disruption. Prime Minister said, in these challenging times, the partnership between France and India has become a strong pillar of trust, stability, and cooperation. He said that the two sides have elevated their relationship to the status of a Special Global Strategic Partnership. Mr Modi said the two countries are launching the TRISHNA satellite next year. This satellite will contribute to ensuring water and food security in the world, he added. Mr Modi said he arrived in France when his government had completed 12 years. He said that India has witnessed transformative growth across sectors in the last 12 years. Earlier, Modi was welcomed with the message "Bonjour Modi", or hello Modi, and chants of "Bharat Mata Ki Jai". The Indian community in

France gathered in large numbers chanting slogans of "Modi, Modi" and "Bharat Mata Ki Jai".

Prime Minister Narendra Modi has left for New Delhi after concluding his successful and 'productive' visit to Paris, marking the third leg of his two-nation visit to France and Slovakia. In a social media post, Mr Modi said that the India-France friendship will become even stronger in the times to come as he concludes his visit to France. Prime Minister said, this visit to France has been extensive when it comes to engagement and outcomes. French President Emmanuel Macron recorded a special farewell video message in Hindi for PM Modi as he was wrapping up his trip to France.

President Droupadi Murmu will attend a programme marking International Sickle Cell Day in Omkareshwar, Madhya Pradesh today. After that, she will travel to Rairangpur in Odisha, where she will inaugurate several development projects. These include a medical camp organised by AIIMS Bhubaneswar, a mega rural piped water supply scheme for mining-affected villages, the Matrushakti Bhavan of the Brahma Kumaris, and a Special Circuit House. As part of the next phase of her visit, President Murmu and Prime Minister Narendra Modi will visit Pahadpur village in Odisha’s Mayurbhanj district tomorrow.

**<><><>**

**PM – VBRY:** Prime Minister Narendra Modi will disburse incentives worth two thousand 400 crore rupees under the  Pradhan Mantri Viksit Bharat Rozgar Yojana (PM-VBRY) in New Delhi today. Labour and Employment Minister Dr Mansukh Mandaviya said that since August last year, more than 63 lakh employees have been brought into the formal workforce under PM-VBRY, of whom nearly 30 per cent are women. He said that over 80 per cent of establishments, incentivised under this scheme, are small enterprises with fewer than 25 workers. Dr Mandaviya said that the youth securing their first government job will receive an incentive of up to 15 thousand rupees in two installments. He stated that the incentives will be transferred through Direct Benefit Transfer to more than 15 lakh beneficiaries during the programme.

**PM - KISAN SCHEME:** Prime Minister Narendra Modi will release the 23rd instalment of the Pradhan Mantri Kisan Samman Nidhi (PM-KISAN) scheme from Tarakeswar in Hooghly district of West Bengal tomorrow. The Ministry

of Agriculture and Farmers Welfare informed that more than 18 thousand 880 crore rupees will be transferred directly into the bank accounts of over 9.44 crore farmers across the country. More than 2.18 crore women farmers will also benefit from the instalment. With this release, the total disbursement under the PM-KISAN scheme since its launch in February 2019 will exceed 4.46 lakh crore rupees. In West Bengal alone, over 45.35 lakh farmers will receive more than 907 crore rupees under the latest instalment. On the occasion, the Prime Minister will also launch several key agriculture initiatives in West Bengal.

**GeM - MoU SUVIDHA KENDRA:** The Government e-Marketplace (GeM) today signed a Memorandum of Understanding (MoU) with Common Service Centre e-Governance Services India Limited (CSC-SPV) in New Delhi. The Commerce and Industry Ministry said that the partnership is aimed at expanding access to government procurement opportunities across the country, particularly in rural and underserved regions. The Ministry added that the MoU marks a significant expansion of the GeM-CSC collaboration, building upon the partnership established in 2022. It further highlighted that the new framework adopts a more comprehensive and outcome-oriented approach, supporting sellers through the onboarding process up to catalogue listing.

**MSP**

Agriculture and Farmer's Welfare Minister Shivraj Singh Chouhan has approved large-scale procurement of pulses and oilseeds at the Minimum Support Price for four states. The Ministry said that the procurement will be undertaken under the Price Support Scheme in Tamil Nadu, Gujarat, Uttar Pradesh and Haryana. Uttar Pradesh has emerged as the biggest beneficiary under the approvals for the Summer 2026 season. In Gujarat, procurement of 18 thousand 250 metric tonnes of moong has been approved for the Summer 2026 season..

**<><><>**

**IMD-WEATHER:** India Meteorological Department (IMD) has forecast heavy rainfall today at isolated places over Assam, Meghalaya, Sub-Himalayan West Bengal and Sikkim. Moderate to heavy rainfall is also expected over Arunachal Pradesh, Bihar, Nagaland, Manipur, Mizoram, Tripura, Tamil Nadu, Puducherry, and Karaikal during the day. According to the Met Department, thunderstorms accompanied by hailstorms are expected today over Himachal Pradesh, Jammu and Kashmir, Ladakh,

Gilgit, Muzaffarabad and Uttarakhand. Places over Delhi, Haryana, Chandigarh, Punjab, Tamil Nadu, Puducherry, Karaikal, Telangana, West Bengal and Sikkim are likely to witness thunderstorms and gusty winds today. IMD said thunder squalls are likely over parts of Bihar, Rajasthan, Odisha, Jharkhand and Madhya Pradesh. Meanwhile, heatwave conditions are expected to persist today over Maharashtra, Telangana and Uttar Pradesh. Andhra Pradesh, Gangetic West Bengal, Konkan, Goa and Odisha are likely to experience hot and humid weather conditions today.

## FIFA WORLD CUP

In FIFA World Cup, Czechia were held 1-1 by South Africa in Group A match at the Atlanta Stadium in United States, last night, which keeps the chances of reaching the knockout stages alive for both the teams.